
నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
23 జనవరి
2024
పేజీలు 8
# అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్






# ప్రస్తుత సమాజంలో విద్య క్రమశిక్షణ అంశంపై అవగాహన సదస్సు

పొన్నూరు మేజర్ న్యూస్ : విద్యార్థిని విద్యార్థులకు "ప్రస్తుత సమాజంలో విద్య ప్రాధాన్యత మరియు క్రమశిక్షణ" అను అంశంపై మోటివేషన్ ప్రోగ్రాం పి బి ఎన్ కళాశాలలో 23 .01 .2024 మంగళవారం ఉదయం 9.30 గంటలకు జరుగుతుందని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పాములపాటి అమరేంద్రనాథ్ సోమవారం తెలిపారు . ఈ కార్యక్రమంలో పి బి ఎన్ కళాశాల పూర్వ విద్యార్థి అయిన కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం ఎమ్మెల్యే, గారిచే మోటివేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం ఎమ్మెల్యే, కు ఘనంగా సన్మాన కార్యక్రమం కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో జరుగు తుందని ఆయన తెలిపారు . కావున అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవల సిందిగా ఆయన కోరారు.

# వివిఐటి విద్యార్థుల " ఓటు హక్కుపై అవగాహన " ర్యాలీ




పెదకాకాని మేజర్ న్యూస్ : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలోని నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్.ఎస్.ఎస్) విద్యార్థుల ఆధ్వర్యంలో శేకూరు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఓటు హక్కు నమోదు. ఓటు ప్రాధాన్యత అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేకూరు గ్రామ సచివాలయం కార్యదర్శి బి. ప్రశాంతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి ఎస్.అనూషా హజరయ్యారు. గ్రామంలోని పలు వీధులలో ర్యాలీగా తిరుగుతూ ఓటు ప్రాధాన్యతను తెలియపరిచారు. ఓటు భవిషత్ తరాలను ముందుకు నడపటానికి ఉపయోగపడుతుందనీ, ప్రజాస్వామ్యంలో ఓటు కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామస్థులచే ప్రశాంత ఎన్నికలకు సహకరిస్తామని, ప్రలోభాలకు ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ఓటు హక్కు వినియోగించుకుంటామని "ఓటర్ల ప్రతిజ్ఞ" చేయించారు. ఈ కార్యక్రమములో ఎన్.ఎస్.ఎస్ అధికారి డా? ఐ.ఎల్.జె. భక్తాసింగ్, జూనియర్ అసిస్టెంట్ వై. ఒమ్ కారమ్మ. విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడదాం ఆంధ్ర పోటీల్లో నంబూరు సచివాలయం జట్టు విజయం

పెదకాకాని మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో నంబూరు సచివాలయం-3 వ జట్టు క్రికెట్ విభాగంలో విజయకేతనం ఎగరవేసింది. ఆదివారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్లో పెదకాకాని జట్టుపై నంబూరు జట్టు గెలుపొందడం జరిగింది. మొదట టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న పెదకాకాని జట్టు పై నంబూరు జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 64 పరుగులు చేసింది. 65 పరుగుల లక్ష్యంతో



బ్యాటింగ్ కు దిగిన పెదకాకాని జట్టు 40 పరుగులకు కుప్పకూలడం గమనార్హం. ఫైనల్ మ్యాచ్లో విజయం సాధించిన నంబూరు సచివాలయం3 జట్టుకు పెదకాకాని ఎంపీడీవో బి. మల్లేశ్వరరావు అభినందనలు తెలియజేసి జట్టు సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడలను నిర్వహిస్తుందని, ఈ క్రీడలను సద్వినియోగం చేసుకొని గ్రామంలో ఉన్న క్రీడాకారులు వారి ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేని కు సన్మానం



పొన్నూరు మేజర్ న్యూస్ : తెలంగాణ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలంగాణలో జరిగిన శాసనసభ ఎన్నికలలో కొత్తగూడెం అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యే గా భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా వారు విద్యాభ్యాసం చేసిన పొన్నూరు పట్టణంలోని పిబిఎన్ కాలేజీ యందు మంగళవారం ఉదయం 10 గంటలకు పూర్వ విద్యార్థులు సన్మాన కార్యక్రమం చేస్తున్నారని తదుపరి సాయంత్రం 6 గంటలకు సాంబశివరావు స్వగ్రామమైన సంకుపాలెం కోదూరు లో గ్రామ ప్రజలు సన్మాన కార్యక్రమం చేపడుతున్నారని అనంతరం భహిరంగ సభ ఏర్పాటు చేయటం జరిగినదనీ భారత కమ్యూనిస్ట్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యన్నారాయణ తెలియజేశారు. గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంల్లో భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ%ఖ%.రామక్రిష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీ. ముప్పాళ్ళ.నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్, ప్రముఖ సినీ నేపథ్య గాయకులుమరియు ప్రజా నాట్యమండలి గాయకులు వందేమాతరం శ్రీనివాస్, మరియు సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి సింగర కొండ. తదితరులు పాల్గొంటారని తెలియజేశారు. కావున పార్టీ సభ్యులు, అభిమానులు సానుభూతిపరులుప్రజా సంఘాల వారు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మండలం న్యాయసేవాధికార పరిధిలో తమ సేవలను అందించేందుకు పారా లీగల్ వాలంటీర్ల నియామకం చేపడుతున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జ్ చైర్మన్ పి రమాదేవి తెలిపారు. కనీసం పదో తరగతి పాస్ అయి ఉండి సేవా కార్యక్రమాల్లో ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఆసక్తి కలిగిన



వారు పూర్తి వివరాలతో ఆధార్ కార్డు, పదవ తరగతి పాస్ అయిన సర్టిఫికెట్ డూప్లికేట్ కాపీలతో ఈ-మెయిల్ ఐడి మరియు ఫోన్ నెంబర్లను జతచేసి ఫిబ్రవరి 6వ తేదీలోగా తమ బయోడేటాను మండల న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో అంద చేయవలసిందిగా ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 9290431326 కు సంప్రదించవలసినదిగా ఆమె కోరారు.

# శ్రీ కోదండ రాముని ప్రత్యేక పూజా కార్యక్రమం



పొన్నూరు మేజర్ న్యూస్ : అయోధ్య లోని రామ మందిరం బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు సోమవారం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా దేవాలయము ప్రత్యేక అలంకరణ చేయడంతో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో. పాల్గొన్న పోకల పెద్ద వెంకట నరసయ్య. పోకల చిన్న వెంకట నరసయ్య. పోకల సుధాకర్. పోకల ఉదయ్ కుమార్. పోకల నాగరాజ్. చుండూరు బంగారయ్య గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ సిటిజన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసరాలు అందజేత



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు లయన్స సిటిజన్స్ క్లబ్ అధ్యక్షులు గూడవల్లి గంగాధర్ రావు ఆధ్వర్యంలో 12వ వార్డు నిరుపేదలకు నిత్యావసర సరుకులు రోడ్డు ప్రక్క చెప్పులు కుట్టుకునే కార్మికులకు పెద్ద గొడుగులుపంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ పేద పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి లయన్స్ సిటిజన్స్ క్లబ్ఎల్లవేళలాతోడ్పాటునందిస్తున్నదనిఆయనపేర్కొన్నారు. విద్య వైద్య రంగాలలో లయన్స్ చేస్తున్న సేవలు అమోఘం అన్నారు . ఈ కార్యక్రమంలో లయన్స్ సిటిజన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్ పి. శ్రీకాంత్, అత్తోట రత్నకుమార్, తాడికొండ వరప్రసాద్ ,రవీంద్ర కుమార్, అనిల్ కుమార్ ,గౌరవ అధ్యక్షులు గవర్నర్ మేళం కృపానందం, కోట శ్రీనివాస్, పరిష, సుధాకర్, తోడేటి రాజు, లయన్స్ సిటిజన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్ర ఆపాలని చూస్తున్న బిజెపి అంతం మొదలయ్యింది



పొన్నూరు మేజర్ న్యూస్ : రోజురోజుకూ ప్రజా మద్దతు కూడగట్టుకుంటున్న రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రను ఆపాలని చూస్తున్న బిజెపి అంతం మొదలయిందని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కా రవీంద్రనాథ్ అన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర అస్సాం రాష్ట్రంలో అడుగిడినినాటి నుండి దాడులకు తెగబడుతున్న తీరును ఖండిస్తూ సోమవారం ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో జక్కా రవీంద్రనాథ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజా మద్దతు కోల్పోతున్న అధికార బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షాలపై దాడులకు తెగబడటం వారి పశు సంస్కృతిని తెలియజేస్తుందని, అస్సాం పిసిసి అధ్యక్షులు భూపేన్ కుమార్ బోరా పై దాడికి తెగబడిన బిజెపి ప్రభుత్వ అప్రజాస్వామిక తీరును ప్రజాస్వామ్యవాదులంతా ముక్తకంఠంతో ఖండించాలని, గాయపడిన పిసిసి అధ్యక్షులను కలిసేప్రయత్నం చేసిన రాహుల్ గాంధీ గారిని నిలువరించడం హిమంతా బిస్వా శర్మ నియంత పోకడలను తెలియజేస్తుందని, భారత జోడో న్యాయ్ యాత్ర ముమ్మాటికీ బిజెపి ప్రభుత్వ పతన యాత్ర అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలికొండ రవిబాబు, రైతు నాయకులు కాకుమాను సంపంగిరావు, యువజన కాంగ్రెస్ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : దమ్ము , ధైర్యం ఉన్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు పట్టణం కన్నావారితోట ఐదో లైను వైఎస్సార్ విగ్రహం దగ్గరి నుంచి మనతో మన రజినమ్మ కార్యక్రమాన్ని సోమవారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించేలా విప్లవాత్మక మార్పులతో సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వం తమదని చెప్పారు. మేనిఫెస్టో లో పొందుపరిచిన 99 శాతం వాగ్దానాలను అమలు చేయడం ద్వారా జగన్ చెప్పాడంటే చేస్తాడనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించారని వెల్లడించారు. కష్టమైనా, నష్టమైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నైజం ఒక్క జగనన్నకు మాత్రమే ఉందని చెప్పారు. సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన ద్వారా ప్రజలకు మన ప్రభుత్వం చేసిన మంచే మన ధైర్యం.. మన బలం .. మన ఆత్మ విశ్వాసం అని పేర్కొన్నారు. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఇప్పటికే 5 లక్షల కోట్ల రూపాయల లబ్ధిని ఈ రాష్ట్ర ప్రజలకు జగనన్న చేకూర్చాని పేర్కొన్నారు. మన ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన ఉద్యోగాల్లో 80 శాతానికిపైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతే నియమితులయ్యారని, ఇదంతా జగనన్న ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల ఫలితమేనని తెలిపారు. మన దేశంలోనే విశ్వసనీయత కలిగిన నేతల్లో జగనన్న ముందువరుసలో ఉంటారని స్పష్టం చేశారు. మీతో మీ రజినమ్మ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. కార్యక్రమం పొడవునా ప్రజలు నీరాజనాలు పలికారు. తాము జగనన్నకే మద్దతుగా ఉంటామని ప్రజలు అడుగడుగునా బదులిస్తూనే ఉన్నారు. డీజే మోతలు, డప్పులు, బాణసంచా పేలుళ్లతో ఆ ప్రాంతం అంతా దద్దరిల్లిపోయింది. పూల వర్షంతో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో నగర మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు, స్థానిక కార్పొరేటర్ ఉమామహేశ్వరి రాజేష్, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, ఆయా విభాగాల అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్పొరేషన్ల చైర్మన్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మైనారిటీలతోనే మార్పు మొదలైంది - కోవెలమూడి రవీంద్ర

గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మైనారిటీలతోనే మార్పు మొదలైంది. ఇక్కడ నిర్వహిస్తున్న ముస్లిం మైనారిటీల సమావేశం ద్వారా ఇది స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపికి అవే చివరి ఎన్నికలు. జగన్ ఇంటికి, ఆ తర్వాత జైలుకు వెళ్లడం ఖాయం. వైసిపి బంగాళాఖాతంలో కలవడం ఖాయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర తెలిపారు. సోమవారం 39వ డివిజన్ నేతాజీ నగర్ లో బాబు ష్యురీటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర (నానీ) మాట్లాడుతూ.. దోచుకోవడం.. దాచుకోవడం తప్ప ఈ సిఎం జగన్రెడ్డి మరేమీ చెయ్యరు. అసెంబ్లీ ఎదురుగానే నాడు హైదరాబాద్ లో హజ్ హౌస్ కట్టించారు. చంద్రబాబుకు



మైనారిటీలపై టిడిపికి ఎప్పుడూ ప్రత్యేకమైన ప్రేమ ఉంది. రాష్ట్ర విభజన తరువాత కర్నూలులో మళ్లీ ఉర్దూ యూనివర్సిటీ పెట్టారు. విజయవాడలో, కడపలో హజ్ హౌస్ లు కట్టారు. ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ఇచ్చారు. దుల్హన్ పథకం చంద్రబాబే తెచ్చారు. పేదరికంలో ఉండే ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పనిచెయ్యాలి. జగన్ ప్రజలకు నొక్కేది ఉత్తుత్తి బటన్%ౌా%.బట్ ఇన్ ద్వారా మద్యం, ఇసుక డబ్బు జగన్ కు చేరుతుంది. మద్యం డబ్బు ఎటుపోతుంది%ౌా% జగన్ బ్రాండ్ల ద్వారా దోచేస్తున్నారు. రాష్ట్రంలో కబ్జాలు, కుంభకోణాలు, బెదిరింపులు, అవి నీతి బాగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారి, సింగం శెట్టి వీరయ్య, షేక్ రుస్తుం బాబు, తోట వెంకటేశ్వర్లు, వల్లమ్ శెట్టి వీరయ్య గౌసులా, పేరు , ఆరోగ్యా రావు, ఆనంద రావు, సుబ్బారావు, రాఘవ, రషీద్, మస్తాన్ వలి, రసూల్, సుబ్బారావు జాన, ఈశ్వర్ ,రాఘవేంద్ర రావు, యన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు సహకరించాలి




గుంటూరు, మేజర్ న్యూస్ : ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి నియమించిన నోడల్ అధికారులు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు ఆకళింపు చేసుకొని ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు కృషి చేయాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం డీఆర్సీ సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన 16 మంది నోడల్ అధికారులతో మరియు వారి సపోర్టింగ్ స్టాఫ్ తో ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు నిర్వహించవలసిన బాధ్యతలపై కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాటు చేసిన మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ , ట్రెనింగ్ మేనేజ్మెంట్ , మెటీరియల్ మేనేజ్మెంట్ , ట్రాన్స్ పోర్ట్ మేనేజ్మెంట్ , కంప్యూటరైజేషన్ , సైబర్ సెక్యూరిటి , స్వీప్ యాక్టివిటీ , లా ఆర్డర్ , సెక్యూరిటి ప్లాన్ , ఈవియం మేనేజ్మెంట్ , మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ , ఎక్స్పెండిచర్ మానిటరింగ్ , బ్యాలెట్ పేపర్ / పోస్టల్ బ్యాలెట్ , మీడియా మేనేజ్మెంట్ , కమ్యూనికేషన్ ప్లాన్ , ఎలక్టోరల్ రోల్ , కంప్లయింట్ రెడ్రెసల్ అండ్ ఓటర్స్ హెల్ప్ లైన్ మరియు అబ్జర్వర్ మేనేజ్మెంట్ టీములకు నియమించిన నోడల్ అధికారులు మరియు సపోర్టింగ్ స్టాఫ్ ఎన్నికల నియమావళిని పూర్తిగా చదివి వాటిపై అవగాహన పెంచుకొని ఎన్నికల విధులు నిర్వహించాల్సి వుంటుందని సూచించడం జరిగింది. ఇందుకు సంబంధించిన ఎన్నికల మ్యానివల్ కాపీలను అందించడం జరుగుతుందని , సంబంధిత నోడల్ అధికారులు అందులోని అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి వుండాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో ఎన్నికల కమిషన్ వారి నియమ నిబంధనలు తూ.చా తప్పక పాటించాల్సి వుంటుందని సూచించారు. సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నోడల్ అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని , నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు వారి నుండి కోరిన సమాచారాన్ని జాప్యం లేకుండా అందించాల్సి వుంటుందని తెలిపారు. 16 మంది నోడల్ అధికారులు వారు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలకు సంబంధించి ప్రత్యేకమైన శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సదరు శిక్షణ తరగతులకు నోడల్ అధికారులతో పాటు సపోర్టింగ్ స్టాఫ్ కూడా తప్పక హాజరు అవ్వాల్సి వుంటుందని తెలిపారు. నోడల్ అధికారులు వారి విధులు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి వుంటే ఎన్నికల విధుల నిర్వహణ సులభంగా వుంటుందని సూచించారు. ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి , ఆర్డిఓ శ్రీఖర్ , నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మీ , పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, డీటీసీ షేక్.కరీం , డిఈఓ శైలజ , వివిధ కమిటీల నోడల్ అధికారులు మరియు సపోర్టింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# 24న రాజధానిలో బందును జయప్రదం చేయండి

తుళ్లూరు మేజర్ న్యూస్ : 42 రోజుల నుండి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన లు చేస్తున్న అంగన్వాడీలపై అత్యంత పాశవికంగా, దుర్మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో దాడులు చేయించి, అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 24వ తేదీ రాజధాని ప్రాంతంలో జరిగే బందు కు వ్యాపార, వాణిజ్య ,వర్తక వర్గాలు పాఠశాలలు, కళాశాలలు సినిమా హాల్స్ ,హెూటల్స్ సహకరించాలని సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎం రవి ఎం భాగ్యరాజులు సోమవారం నాడు తుళ్లూరులోఒక ప్రకటనలో కోరారుఅంగనవాడిలపై ప్రభుత్వ ధమనకాండ కు నిరసనగా జరిగే ఈ బంధు లో రాజధాని లోని రైతులు, కూలీలు కార్మికులు ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారుకోరారుబంద్ సందర్భంగా 24వ తేదీన తుళ్లూరులో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు

# రామాలయం వద్ద ప్రత్యేక పూజలు



గుంటూరు, మేజర్ న్యూస్ : అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లో రాజధాని వాకర్స్ అసోసియేషన్ వారు ఆర్యవైశ్య కమిటీ వారు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వారు, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం వారు,చౌత్ర సెంటర్ రామాలయం గుడి వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్న గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారు ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం బాల రాముని విగ్రహ ప్రతిష్ట దేశంలో పండుగ వాతావరణం నెలకొందని ప్రజలందరూ ప్రాంతాలకి మతాలకి కులాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని తెలియచేసారు.

# లాలుపురం ఆలయాల్లో ప్రత్యేక పూజలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం లాలుపురం లోని పలు ఆలయాల్లో సోమవారం అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక అలంకారాలను ఏర్పాటు చేశారు. బాణాసంచా కాల్చారు. ర్యాలీలు నిర్వహించారు. మహిళలు దీపారాధనలతో హారతి పల్లెలను చేత పట్టుకొని ఆలయాల వద్ద సందడి చేశారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ అనే నామంతో గ్రామం మారుమ్రోగింది. ప్రతి ఇంటిపై కాషాయం జండా ఎగురవేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# నేడే అన్నా క్యాంటీన్ ప్రారంభం

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా దుగ్గిరాల మండల కేంద్రం దుగ్గిరాల లోని రైలు పేటలో మంగళవారం అన్న క్యాంటీన్ ను ప్రారంభించును నట్లు తెలుగుదేశం మండల నాయకులు తెలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో అన్న క్యాంటీన్ ను. రైలు పేటలో ప్రారంభించ.ను నట్లు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తెలిపారు.


Happy Birthday
యువనాయక
జవ్వాది కిరణ్‌చంద్
తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ


తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
శ్రీ నారా లోకేష్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
కళ్ళం రాజశేఖరరెడ్డి
తెలుగురైతు గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు

అతడు సేవచేయు దినములు సంపూర్ణమైనప్పుడు తన యింటికి వెళ్లెను.
లూకా సువార్త 1:23

# ఆదరణ కూడిక



సాక్షి శేషులు

## రెవ. డా. జెనిపల్లి డేవిడ్ గారు

వ్యవస్థాపకులు - యేసుక్రీస్తు ప్రార్థన మందిరం

**23.01.2024, మంగళవారం**
**ఉదయం 9 గంటల నుండి**
**యేసుక్రీస్తు ప్రార్థన మందిరం**
రత్నపురి కాలనీ, గుంటూరు.

ఆహ్వానించువారు
**పాస్టర్ జె.జె.ఎస్ ఆరోన్**
మరియు
యేసుక్రీస్తు ప్రార్థన మందిర విశ్వాస కుటుంబం

## లూథరన్ చర్చి ప్రారంభించిన మాజీ హెూం మంత్రి సుచరిత



తుళ్లూరు మేజర్ న్యూస్. రాజధాని అమరావతిలోని తుళ్ళూరు మండలం, శాఖమూరు గ్రామంలో లూథరన్ నూతన దేవాలయంను మాజీ హెూంమంత్రి తాడికొండ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మేకతోటి సుచరిత సోమ వారం ప్రారంభించారు అనంతరం మేకతోటి సుచరిత నూతన దేవాలయం లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి సమపాళ్లల్లో అందిస్తున్న ఒకే ఒక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు సామాజిక న్యాయం జగనన్న పాలనలోనే సాగుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో తుళ్ళూరు మండలం వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, శాఖమూరు గ్రామ నాయకులు మరియు వివిధ అనుబంధ విభాగాల నాయకులు, దైవజనులు భక్తులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్త శివయ్య కు మాజీ హెూంమంత్రి నివాళి



తుళ్ళూరు మేజర్ న్యూస్ : వైసిపి కార్యకర్త బొందల పాటి శివయ్య మరణం తీరనిలోటని మాజీ హెూంమంత్రి తాడికొండ నియోజకవర్గ వైసిపి సమన్వ యకర్త మేకతోటి సుచరిత పేర్కొన్నారు సోమవారం తుళ్లూరు మండలం మందడం గ్రామంలో బొందలపాటి శివయ్య అనారోగ్యం కారణంగా స్వర్గస్తులైనారు వారి భౌతిక కాయానికి ఆమె నివాళులు అర్పించారు శివయ్య కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు మండల వైసీపీ అధ్యక్షుడు కొప్పుల శేషగిరి రాంబాబు ఆలూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో ప్రజలు అందించిన ఫిర్యాదులను గుణాత్మకంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి , డీఆర్ఓ కే. చంద్రశేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవీంద్ర రావు, కే.స్వాతి , ఆర్డీఓ పి. శ్రీఖర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 213 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రీఓపెన్ అయిన పిటీషన్లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్ , సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూదనరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, డిఈఓ శైలజ, డిఎస్ఓ కోమలి పద్మ , డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ , డీసీహెచ్ ఎస్ డా.కే.సుబ్రమణ్యం రాజు , తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లాలో 17,72,022 మంది ఓటర్లు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 సంబంధించి అన్ని ప్రక్రియలు పారదర్శకంగా నిర్వహించి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 17,72, 022 తో ఓటర్ల తుది జాబితాను ప్రచురించటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్ర శేఖరరావు తో కలసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్-ఎస్ఆర్ 2024 తుది ఓటర్ల జాబితాలో 8,55,262 మంది పురుషులు, 9,13,852 మంది మహిళలు, 191 మంది థర్డ్ జండర్, 930 మంది ఓవర్సీస్ ఓటర్లు, 1787 సర్వీస్ ఓటర్లు ఉన్నారన్నారు. ఈపీ రేషియో 730, జండర్ రేషియో 1,069 ఉందన్నారు. జిల్లాలో ఎస్ఎస్ఆర్ 2024 ప్రిరివిజన్ యాక్టివిటీస్ 01.06.2023 నుంచి 16.10. 2023 వరకు నిర్వహించటం జరిగిందని, రివిజన్ యాక్టీవిటీస్ లో భాగంగా 17.10.2023 న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రకటించటం జరిగిందన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించటంతో పాటు, 09.12.2023 వరకు అందించిన క్లైయిమ్ లను పరిష్కరించి తుది ఓటర్ల జాబితాను ప్రచురించటం జరిగిందన్నారు. ఎస్-ఎస్ఆర్ 2024 ప్రీరివిజన్ యాక్టివిటీస్ లో భాగంగా 21.07.2023 నుంచి బూత్ లెవల్ అధికారులు జిల్లాలోని 6,49,204 ఇళ్ళలోని 17,22,064 ఓటర్లను ఇంటింటికి వెళ్ళి వెరిఫికేషన్ చేయటం జరిగిందన్నారు. దీనిలో భాగంగా 18,092 నూతన ఓట్లకు ఫారం 6 దరఖాస్తులు, చనిపోయిన, డూప్లికేట్, పర్మినెంట్ షిఫ్టింగ్ కు సంబంధించి 30,903 ఓట్లు తొలగింపు, 44,991 ఓటర్లకు కరెక్షన్లు, 18,141 ఓటర్లకు చిరునామా మార్పుకు దరఖాస్తుల చేయించి పరిష్కరించటం జరిగిందన్నారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ కు సంబంధించి మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 5 నూతన పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయటం జరిగిందని, దీంతో జిల్లాలో పోలింగ్ స్టేషన్ల సంఖ్య 1879 నుంచి



1884 కి చేరిందన్నారు. జిల్లాలో ఓటరు నమో దుకు సంబంధించి నిర్వహించిన స్వీప్ యాక్టివిటీస్ లో భాగంగా 399 విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు నిర్వహించటం ద్వారా డ్రాఫ్ట్ నోటిఫికేషన్లో 14,399 మంది ఉన్న 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న ఓటర్లు, తుది జాబితాలో 35,762 కి పెరిగిందని , 21,363 మంది నూతన ఓటర్లు స్వీప్ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించి చేర్పించటం జరిగిందన్నారు. ఎస్ఎస్ఆర్ 2024 కు సంబంధించి రాజకీయ పార్టీలు 45,359 మంది ఓటర్లపై తెలిపిన అభ్యంతరాలను పూర్తిగా వెరిఫై చేసి వాటిలో 30,862 మంది సాధరణ నివాసిగా విచారణలో తేలిందని, మిగిలిన 6,088 వెరిఫికేషన్ కు ముందే తొలగించినట్లు గుర్తించటం జరిగిందని, చనిపో యిన, డబల్ ఎంట్రీలు, పర్మినెంట్ గా షిఫ్ట్ అయిన వారికి సంబంధించి 8,409 ఓట్లు తొలగించటం జరిగిందన్నారు. వివిధ వార్తపత్రికలలో ఓటర్ల జాబితాకు సంబంధించి 45 వ్యతిరేక వార్తలు ప్రచురించగా వాటిని క్షేత్రస్థాయిలో వెరిఫై చేసి చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతులు, 80 సంవత్సరాలు వయస్సు దాటిన వారు దరఖాస్తు చేసుకుంటే వారికి ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పిస్తున్న నేపథ్యంలో జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల ఓటర్లు 14,270 మందిని, 80 సంవత్సరాల వయస్సు దాటిన వారు 31,800 మందిని గుర్తించటం జరిగిందన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా నాటికి జిల్లాలో జీరో, జంక్ క్యారక్టర్ల డోర్ నెంబరు తో 354 ఉండగా వాటిలో 321 పరిష్క రించటం జరిగిందని, మిగిలిన 33 సాంకేతిక కారణాలతో పరిష్కరించటం వీలు కాకపోవటంతో ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్ళటం జరిగిందని , వాటిని పరిష్కరించటం జరుగుతుందన్నారు. ఒకే డోర్ నెంబరుతో పది మందికి మించి ఓటర్లు ఉన్న 7,055 డోర్ నెంబరులోని 1,04,172 ఓటర్లను వెరిఫై చేసి 6,995 ఇంటి డోర్ నెంబర్లను సరిచేయటం జరిగిందన్నారు. 60 డోర్ నెంబర్లుకు సంబంధించి వాస్తవంగా అక్కడ పదిమందికి మించి ఓటర్లు ఉన్నట్లు వెరిఫికేషన్ లో తెలిందని దానికి సంబంధించిన కారణాలను వివరించటం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎస్ఎస్ఆర్ 2024 కు సంబంధించి అన్ని ప్రక్రియలను అసెంబ్లీ నియోజవర్గ స్థాయిలో ప్రతి మంగళవారం, జిల్లా స్థాయిలో ప్రతి బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారికి ఎప్పటికప్పుడు వివరాలు అం దించి, వారు తెలిపిన అంశాలను, అభ్యంతరాలను పరిష్కరించటం జరిగిందన్నారు. జిల్లాలో ఎస్-ఎస్ఆర్ 2024 తుది ఓటర్ల జాబితా ప్రింట్ కాపీలు, సీడీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించామన్నారు. ఈవీఎంలపై అవగాహన కోసం జిల్లాలో ఏడు మొబైల్ వాహనాలు ద్వారా, జిల్లా కేంద్రంలోను, ప్రతి నియోజకవర్గ కేంద్రంలోను ఈవీఎం కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఎస్ఎస్ఆర్ 2024 తుది జాబితా 2023 డిసెంబరు 9 వ తేదీ వరకు అందించిన దరఖాస్తుల ప్రకారం ప్రచురించటం జరిగిందని, ఓటర్లు నమోదు నిరంతర ప్రక్రియను 2023 డిసెంబరు 9 తేదీ తరువాత అందించిన దరఖాస్తులను పరిష్కరించి ఓటర్లు జాబితాలో నమోదు చేయటం జరుగుతుందన్నారు. ఎన్నికల నామినేషన్ చివరి తేదికి 10 రోజుల ముందు వరకు వచ్చిన అన్ని ఓటరు దరఖాస్తులను పరిష్కరించి ఓటరు జాబితాలో నమోదు చేయటం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బల్క్ గా ఓటరు జాబితాకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించటం జరగదని , సంబంధిత ఫారం లు ద్వారా దరఖాస్తు చేసుకుంటే వెరిఫై చేసి పరిష్కరించటం జరుగుతుందన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు దరఖాస్తులు అందించింతే చర్యలు తీసుకోవటం జరుగుతుందని, పశ్చిమ నియోజకవర్గంలో దీనికి సంబంధించి ఒక కేసు నమోదు చేసి చార్జిషీటు వేయటం జరిగిందన్నారు. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ. రవిందరరావు, లక్ష్మీకుమారి, ఆర్డీవో శ్రీఖర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, డీఆర్డీవో పీడీ హరిహరనాథ్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శిరీషా పాల్గొన్నారు.

# రాజధాని అమరావతిలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

తుళ్ళూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి ప్రాంతంలోని టిడిపి నాయకుడు దళిత జేఏసీ నేత పులిచిన్న ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు సోమవారం తాళ్లాయపాలెం కృష్ణా నది తీర ప్రాంతంలో అబ్బురపరిచే విధంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలను పులి చిన్న నిర్వహించారు వినూత్నంగా కృష్ణానది మధ్యలో లోకేష్ జన్మదిన సంబరాలు జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, యువగళం నేత నారాలోకేష్ జన్మదిన వేడుకలను వినూత్న రీతిలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని పులిచిన్నా అన్నారు పులిచిన్న అబ్బురపరిచే విధంగా 100 అడుగుల లోకేష్ కటౌట్ చిత్రాన్ని మోటార్ల సాయంతో కాటౌట్ నీళ్లపై నడవటం నిజంగా లోకేష్ నీళ్లపై నడిచివస్తున్న భ్రాంతిని కలిగించారు.చుట్టూ కొన్ని నాటుపడవలను ఏర్పాటు చేశారు.తాళ్లాయపాలెం పుష్కర ఘాట్ సమీపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పులి. చిన్నా మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్ర సభతో నభవిష్యత్ గా నిలిచిందన్నారు.కొన్నివేల కిలో మీటర్లు పాదయాత్ర చేసి రైతులు,రైతుకూలీలు,మహిళలను పలకరిస్తూ, వారి కష్టసుఖాలను తెలుసుకొన్నారు.రాష్ట్రంలో




వైసీపీ పాలనలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూసారన్నారు.స్తబ్దత గా వున్న తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.రాష్ట్రంలో అన్ని రంగాలు మూతపడ్డాయన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ కార్పొరేషన్ లుమూతపడ్డాయన్నా విషయాన్ని బడుగు బలహీనవర్గాలు వర్గాలు గమనించాలన్నారు రాష్ట్రంలో కార్పొరేషన్ లకు వచ్చే కేంద్రప్రభుత్వ నిధులు,రాష్ట్ర ప్రభుత్వ నిధులన్నీ వైసీపీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకుదారిమళ్లించిందన్నారు.రాష్ట్రం అభివృద్ధి విషయంలో ఇరవైసంవత్సరాలు వెన్నక్కి వెళ్లిందన్నారు.మళ్ళీ ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే చంద్రబాబు నాయక త్వంలో తెలుగుదేశం అధికారంలోకి రావాలన్నారు. తెలుగుదేశం,పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీల గెలుపుకు అందరు సహకరించా లని పులిచిన్న కోరారు.ఈ కార్యక్రమంలో చిన్న అభిమానులు,టీడీపీ,జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏపీలో 14 లక్షల ఫిర్యాదులు...5.6 లక్షల ఓట్ల తొలగింపు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ముసాయిదా జాబితా కంటే తుది జాబితాలో ఓటర్ల సంఖ్య పెరిగిందని ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) ముకేశ్‌కుమార్ మీనా తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం సోమవారం తుది ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు చెప్పారు. అక్టోబర్ 27న జారీ చేసిన ముసాయిదా జాబితా అనంతరం 5.8 లక్షల మంది ఓటర్లు పెరిగారని పేర్కొన్నారు. యువ ఓటర్లు సైతం 5 లక్షల మేర పెరిగారని వెల్లడించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఆగస్టు 2023లో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు రాష్ట్రంలో పర్యటించారు. ఆ సమయంలో రెండు ప్రధాన సమస్యలు వారి దృష్టికి వచ్చాయి. తప్పుడు అడ్రస్‌లు, అసలు చిరునామా లేకుండా, ఒకే ఇంట్లో పదికి మించి ఓటర్లు ఉండటం.. ఇలా పలు సమస్యలు వారి దృష్టికి వచ్చాయి. వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. చిరునామా లేకుండా 2.51 లక్షల మంది ఉన్నట్లు గుర్తించాం. 10 కంటే ఎక్కువ ఓటర్లు కలిగిన 1.51 లక్షల ఇళ్లను తనిఖీ చేసి 25లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించాం. కొన్నిచోట్ల ఒకే చిరునామాతో 700మందికిపైగా ఉన్నారు. ఈ సమస్యను 98 శాతం మేర సరిచేశాం. కొన్ని అంశాల్లో సాంకేతిక కారణాలతో పూర్తి స్థాయిలో సవరణ చేయలేకపోయాం. 14 లక్షల ఓటర్లకు సంబంధించి రాజకీయ పార్టీలు ఫిర్యాదులు ఇచ్చాయి. వాటిని పరిశీలించి 5.6 లక్షల ఓట్లను తొలగించాం. కొందరు దురుద్దేశపూర్వకంగా ఫారం-6, ఫారం-7 నమోదు చేశారు. అలాంటివారిపై 70 కేసులు నమోదు చేశాం. కొత్త దరఖాస్తులపైనా సమీక్ష చేస్తాం. 80 ఏళ్ల వయసు పైబడిన వారి ఇళ్లకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటాం. ఈ తరహా ఓటర్లు రాష్ట్రంలో 4.70 లక్షల మంది ఉన్నారు. ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు అభ్యంతరాలపై సీఈఓ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. ఓటరు తుది జాబితాను అన్ని పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచుతాం" అని ముకేశ్ కుమార్ మీనా తెలిపారు.

# విధుల్లో చేరని అంగన్వాడీలపై ఏపీ ప్రభుత్వం చర్యలు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తమ సమస్యలు పరిష్కరించాలంటూ గత 42 రోజులుగా సమ్మె చేస్తోన్న అంగన్వాడీలు, హెల్పర్లపై ఏపీ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సోమవారం ఉదయం 9.30 గంటలలోపు విధుల్లో చేరని వారిని తొలగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గుంటూరు జిల్లాలో విధులకు హాజరుకాని 1,734 మంది, పల్నాడు జిల్లాలో 1,358 మందిని తొలగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు టెర్మినేషన్ ఆర్డర్లను జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 80వేల మందికిపైగా సిబ్బం దిని తొలగిస్తూ టెర్మినేషన్ ఆర్డర్లను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 12వ తేదీ నుంచి



అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సమ్మె చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,04,000 మందికి ప్రభుత్వం నోటీసులు జారీ చేయగా.. వారిలో 20 శాతం మంది కార్యకర్తలు, హెల్పర్లు విధుల్లో చేరారు. మిగతా వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్లు టెర్మినేషన్ ఆర్డర్లు సిద్ధం చేశారు. వీటికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సిబ్బంది తొలగింపుతో కొత్తవారి భర్తీకి ఈ నెల 25న నోటిఫికేషన్ జారీ చేసే అవకాశాలున్నాయి.

# సర్వేలో తగ్గుతున్న భూమెక్కడ..!!

పల్నాడు జిల్లా, నేటి దిన పత్రిక సూర్య బ్యూరో : ఇంట్రో...... ఉమ్మడి గుంటూరు జిల్లాలో భూముల రీ సర్వే నత్తనడకలా సాగుతోంది సాగుతోంది. ఇప్పటివరకు కేవలం 50 నుంచి 60 గ్రామాల్లో మాత్రమే భూముల సర్వే జరిగింది చెబుతున్నారు. అనేకచోట్ల రైతుల నుంచి ఆశించిన స్థాయిలో సానుకూలత రావటం లేదు. రీ సర్వే కి సంబంధించి ల్యాండ్ మ్యాప్లను కూడా కొంతమంది రైతులు తీసుకోవటం లేదంటున్నారు. భూముల్లో పూర్వీకుల ఆస్తి వివరాలు, వివరాలకు సంబంధించి సక్రమమైన అంశాలను రైతులు తెలియజేయడం లేదని సర్వే అధికారులు చెబుతున్నారు. డ్రోన్ పద్ధతిలో జరుగుతున్న ఈ సర్వే భవిష్యత్తులో రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది. గ్రామ కంఠం భూములను కూడా సర్వే చేస్తున్నారు. సర్వేకి రైతులు సేకరించాలని అధికారులు కోరుతున్నారు.,........ జిల్లాలో భూముల రీసర్వే పక్రియ నత్తనడకన సాగుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 57 మండలాలు, 1100 గ్రామాల్లో దాదాపు 23 లక్షల ఎకరాల పట్టా, ప్రభుత్వ భూములున్నాయి. ఏడాదిన్నర క్రితం జగనన్న భూహక్కు - భూరక్ష అనే పథకం పేరుతో దేశంలోనే మొదటసారి జరుగుతున్న ఈ సర్వేకు రైతుల నుంచి ఆశించిన స్థాయి లో ఆదరణ లభించడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలు సుమారు 50 గ్రామాల్లో ఇప్పటికే రీసర్వే పక్రియ పూర్తి అయ్యింది. కొంతమంది రైతులకు నోటీసులు ఇచ్చారు. అయితే రీసర్వేకు సంబంధించి ల్యాండ్ ప్లాన్(ఎల్‌పీ) మ్యాపులను తీసుకునే విషయంలో రైతులు ముందుకు రాకపోవడంతో తహశీల్దార్ల వద్దనే ఉన్నట్లు అధికారులు చెబుతుండడం గమనార్హం. రైతులు పలువురు సర్వేపై ఆసక్తి చూపటం లేదు. డ్రోన్ ప్లేతో ప్రారంభమై శాటిలైట్ నుంచి బేస్ స్టేషన్ల సాయంతో రోవర్ కనెక్షన్‌తో జరిగే ఈ సర్వేపై రైతులు ఆసక్తి చూపడంలేదు. ఇన్నాళ్లు ఉన్న భూ హద్దులతో కాలం వెళ్లబుచ్చిన రైతన్నలకు రోవర్ పద్ధతిలో భూముల హద్దులు నిర్ణయించడం మింగుడు పడడం లేదు. ఈ విధానంలో ఉన్న భూమిలో ప్రతి ఎకరాకు 5 సెంట్ల వరకు భూమి తగ్గవచ్చు, పెరగవచ్చనే విధంగా అధికారులు చెబుతుండడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. అయితే రీసర్వేలో తరుగుదలే కానీ భూమి పెరుగుదల జరగడం లేదనే వాదన రైతుల్లో ఉంది. దీంతో రీసర్వే అధికారులు నోటిసులిచ్చినా కూడా రీసర్వే సమయంలో అక్కడకు వచ్చేందుకు రైతులు ససేమీరా అంటున్నారు. రైతులు సహకరించడం లేదని అధికారులు చెబుతున్నారు. భూముల రీసర్వేకు ఆశించిన స్థాయిలో రైతులు సహకరించడం లేదని... దీంతో సర్వే సక్రమంగా నిర్వహించలేకపోతున్నామని రెవెన్యూ, సర్వేశాఖల సిబ్బంది వాపోతున్నారు. స్వాతంత్ర్యం రాక మునుపు బ్రిటీష్ హయాంలో 1905లో దేశ వ్యాప్తంగా భూముల సర్వే జరిగింది. నాడు నాటిన హద్దులు తెలిపే సర్వే రాళ్లు నేడు కనపడడం కష్టతరమైంది. ప్రధానంగా భూ సమస్యలు రాష్ట్రంలో అధికమై కోర్టుల్లో వేలాది కేసులు నేటికి పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులను అధిగమించేందుకు రైతుకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రీసర్వేకు శ్రీకారం చుట్టింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత ఏడాదిన్నర కాలంగా ఈ పక్రియ శరవేగంగా జరిగేందుకు రాష్ట్ర అధికారులు మొదలు జిల్లా కలెక్టర్, జేసీలు, రెవెన్యూ డివిజనల్ అధికారులు సర్వే యంత్రాంగంతో తీవ్ర కసరత్తు చేస్తున్నారు. వారం వారం సమీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే రైతుల సహకరించేంతవరకు ఈ రీసర్వేకు ఫలితాలు రావడం గగనమే. అనాధిగా ధనబలం ఉన్న భూస్వాములు, భూబకాసురులు, అధికారుల అండతో ప్రభుత్వ భూములను అడ్డగోలుగా పేద, దళిత వర్గాల నుంచి దక్కించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకొని దర్జాగా అనుభవిస్తున్నారు. రీ సర్వేతో వారి గుట్టు రట్టు కానుంది. ఆ భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందనే అనే అనుమానాలు బలంగా ఉండడంతో సర్వేకు ససేమిరా అంటున్నట్లు తెలుస్తోంది. డ్రోన్ ప్లే ద్వారా సర్వే ఈప్రక్రియ ద్వారా గ్రామాలకు సంబంధించిన బావులు, గట్లు, సర్వే నెంబర్లు, చెట్లు, ఖాళీ స్థలాల చిత్రాలు చిత్రీకరిస్తాయి. ఆ మ్యాపుల ఆధారంగా పల్నాడు జిల్లాలో నరసరావుపేట, గురజాల, 3 బేస్ స్టేషన్ల ఆధారంగా శాటిలైట్ పద్ధతిలో రీసర్వే జరగనుంది. అయితే ఈ సర్వేలో వాతావరణం అనుకూలించక పోతే అక్షాంశాలు, రేఖాంశాలల్లో వ్యత్యాసాల వల్ల కచ్చితమైన సర్వే నివేదికలు రావనే వాదన ఆశాఖలో ఉంది. అయి తే శాటిలైట్ పద్ధతిలో రోవర్‌తో జరిగే సర్వేలో సర్వే నెంబర్ల ఆధారంగా కచ్చితమైన సమాచారం వస్తోందని వాదన కూడా లేకపోలేదు. మ్యాపులను అందుకోని రైతులు జిల్లాలో శరవేగంగా జరుగుతున్న రీసర్వే దాదాపు 50 గ్రామాల్లో పూర్తి అయ్యింది. కొంతమంది రైతులకు నోటిపికేషన్ కూడా ఇచ్చారు. అయితే ఆమ్యాపులను రైతులకు అందించే విషయంలో తహసీల్దార్లు అడుగు ముందుకు వేయలేదు.

## సొంత కుటుంబం పై విషం చిమ్మించే నీచుడు జగన్ :మన్నవ మోహన కృష్ణ




గుంటూరు , మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కుటుంబాలలోని మహిళలపై విషం చిమ్మించిన జగన్ రెడ్డి తన సొంత కుటుంబ సభ్యులపై కూడా సామాజిక మాధ్యమాల ద్వారా విషం చిమ్మించడం దారుణమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ టిడిపి నాయకులు మన్నవ మోహన కృష్ణ విమర్శించారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిల తన సొంత చెల్లి అనే ఉచ్చ నీచం మరచి తన సామాజిక మాధ్యమాల ద్వారా ఆమె వ్యక్తిగత జీవితం పై అసభ్యకర పోస్టులు పెట్టించడం జగన్ కే సాధ్యమని ఆయన దుయ్యబట్టారు. 2019 ఎన్నికలలో గెలుపు కోసం సొంత బాబాయిని దారుణంగా హత్య చేయించిన జగన్ 2024 ఎన్నికల్లో తన గెలుపుకు ఎక్కడ అడ్డంకిగా మారుతుందో అని తన సొంత సోదరిపై కూడా తన పేటీఎం కార్యకర్తలతో అసభ్యకరమైన పోస్టింగులు పెట్టించడం సభ్య సమాజం తలదించుకునే సంఘటన అని మన్నవ పేర్కొన్నారు.తన పదవి కోసం మహిళలను నీచంగా చిత్రీకరిస్తున్న జగన్ కు అదే మహిళల చేతిలో రానున్న ఎన్నికలలో గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.దిశా యాక్ట్ చట్టం అంటూ అమలయితే అది జగన్ మీద అతను విసిరేసే పైసల కోసం అసభ్యకరమైన పోస్టింగులు పెట్టే పేటీఎం కార్యకర్తల పైన నమోదు చేయాలని మన్నవ మోహన కృష్ణ డిమాండ్ చేశారు.

## నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీదేవి



తుళ్లూరు మేజర్ న్యూస్ : తెలుగు యూత్ ఐకాన్, జనాకర్షణ కలిగిన నేత టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అని తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు సోమవారం. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె మాట్లాడారు. తాత, తండ్రి పేరు ప్రతిష్టలు ఏమాత్రం మసకబారనీయకుండా తనదైన శైలిలో హుందాతనంతో కూడిన రాజకీయాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక పేజీలను నారా లోకేష్ సృష్టించుకున్నారని కొనియాడారు. భగభగమని మండే రాజకీయ కొలిమిలో సలసల మరుగుతూ, ఎర్రబడి ఎన్నో సుత్తి దెబ్బలు భరిస్తూ పదును తేరి ఖడ్గంగా మారి బయటకు వచ్చిన ఆ ఖడ్గమే నారా లోకేష్ అని కొనియాడారు. నాయకుడిగా తన నుంచి జనం ఏమి ఆశిస్తున్నారో అది తిరిగి ప్రజలకు ఇచ్చేయడానికి నారా లోకేష్ సిద్ధమయ్యారని తెలిపారు.

## ప్లాస్టిక్ నివారణ పై అవగాహన ర్యాలీ



పెదనందిపాడు మేజర్ న్యూస్ : పెదనందిపాడు మండలం లోని పాలపర్రు గ్రామంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హసీనా బాను మాట్లాడుతూ ప్లాస్టిక్ కి బదులుగా ప్రతి ఒక్కరూ గోనె సంచులను వాడాలని , ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ఉన్నత పాఠశాల నందు వ్యవసాయ విద్య మీద అవగాహన కార్యక్రమం నిర్వహించి , వ్యాసరచన క్విజ్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ బింధ్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనస్సు గెలుచుకున్న నారా లోకేష్




















మంగళగిరి, మేజర్ న్యూస్ : ఓడిన చోటే ప్రజల మనస్సు గెలుచుకున్నాడు. ప్రత్యర్దులు వెన్నులో వణుకు పుట్టిస్తు న్నాడు.. పోటీ చేస్తే ఓడిపోతామనే విధంగా ప్రత్యర్దులు భయపడే విధంగా బలమైన క్యాడర్ తో ముందుకు దూసుకువెళ్తున్నాడు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల మెజార్టీ దిశగా అడుగులు పడటం రాజకీయ చాణ్యకతకు నిదర్శం. విమర్శకులే ప్రశంసించే విధంగా సేవా ధృక్పద్దం కనపడుతుంది. మంగళగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్దిగా అడుగుపెట్టిన రోజు నుండి నేటికి ప్రత్యర్దుల నిందలు, అపవాదులు, అసత్యప్రచారాలు నడుమ పోరాట పటిమతో ముందడుగు వేశాడు. క్రమశిక్షణ, నిబద్దతతో మంగళగిరి రాజకీయాలను అఖిలింపు చేసుకుని రాజకీయ పరిణితి సాధించాడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ . టిడిపి అధినేత, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు రాజకీయ వారసుడిగా 2019 ఎన్ని కల్లో మంగళగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్దిగా ఓడిపోయారు. అప్పటి నుండి మంగళగిరి నియోజకవర్గం ను వీడకుండా వైకాపా కంచుకోటలు బీటలు వాలే విధంగా గండి కొట్టాడు. రాష్ట్ర రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తూనే నియోజకవర్గంలో బలమైన శక్తిగా మారాడు. మన మంగళగిరి మన లోకేష్ అంటూ వ్యతిరేకించిన వారే నుండే ప్రశంసలు అందుకుంటున్నారు. . ప్రత్యర్దులు అభ్యర్దులను మార్చుకునే పరిస్దితులు తీసుకువచ్చారు. రాజకీయ చతురతను ప్రదర్శిస్తూ బరిలో ఎవరున్న ఓడిపోతారనే విధంగా నియోజకవర్గ టిడిపిని బలోపేతం చేసి తీర్చిదిద్దారు.

**లోకేష్ సేవా ధృక్పద్దంతో ప్రజలకు చేరువైయ్యాడు.**

మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు నారా లోకేష్ పలు సంక్షేమ పధకాలను అందిస్తున్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా బడుగు, బలహీన, అట్టడుగు వర్గాలే అధికం. రేక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులలో వెలుగు నింపేందుకు తన వంతు సాయం అందిస్తున్నారు నారా లోకేష్. అభ్యాగులను అదుకునేందుకు నారా లోకేష్ ముందుంటున్నారు. ఏదైన ఘటన జరిగితే వెంటనే స్పందింస్తూ సాయం అందింపచేస్తున్నారు. మంగళగిరి బస్టాండ్ సెంటర్ , తాడేపల్లి నులకపేటలో 519 రోజుల నుండి నేటికి అన్న క్యాంటీన్లు నిర్వహిస్తూ, ప్రతి రోజు మధ్యాహ్నాం 300 వందల మందికి ఉచితంగా భోజనం అందింపచేస్తున్నారు.

**వైద్య సేవలు**

మంగళగిరి టిప్పర్ల బజార్ లోనూ, తాడేపల్లిలో రెండు ఆసుపత్రులను నిర్వహిస్తూ, ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందింపచేస్తున్నారు. నిపుణులైన వైద్యులు, వైద్య సిబ్బంది, తో పాటు ఉచితంగా రక్త పరీక్షలు, రోగ నిర్దారణ పరీక్షలు, మందులు అందచేస్తున్నారు.

**చేనేత కార్మికులకు రాట్నాలు అందచేత**

మంగళగిరి పట్టణంలోని చేనత కార్మికులకు స్వయం ఉపాధికి తొడ్పాడుతూ 550 రాట్నాలు అందచేశారు. నియోజకవర్గంలో 5 వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేసి ఎక్కడ తాగునీటి సమస్య ఉన్న ట్యాంకర్ల ద్వార మంచినీటిని ప్రజలకు అందింపచేస్తూ దాహార్తి తీరుస్తున్నారు. మంగళగిరి పట్టణంలో ఎంఎస్ఎస్ భవన్, తాడేపల్లి పట్టణంలో, కుంచనపల్లి, దుగ్గిరాల తాడిబోయిన వారిపాలెంలో స్వంత నిధులతో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయించారు. ఉచితంగా ప్రజలకు మంచినీటిని అందిస్తు న్నారు. వేసవికాలంలో చలివేంద్రలు నిర్వహిస్తున్నారు.

అద్దె భారం తగ్గింది ...చిరువర్తకులు, తొపుడు బండ్ల వ్యాపారులు యజమానులైయ్యారు.

అద్దె బండ్లుతో స్వయం ఉపాధి పోందే వారికి ఆర్దిక అసరాగా ఉచితంగా బండ్లను అందిస్తున్నారు. తోపుడు బండ్లు, ప్లాట్ ఫాం రిక్షా బండ్లు, రిక్షాలు, ఇస్త్రీ బండ్లు, వికలాంగులకు యూడు చక్రాల బండ్లు, ఉచితంగా అందిస్తూ వారికి ఉపాధి కల్పన కు తొడ్పాడుతున్నారు. నేటికి 1361 మందికి తోపుడు బండ్లు, ప్లాట్ ఫాం రిక్షా బండ్లు, రిక్షాలు, ఇస్త్రీ బండ్లు, వికలాంగులకు యూడు చక్రాల బండ్లును అందింపచేశారు. నియోజకవర్గ పరిధిలో సెలూన్ చైర్లు 80 మందికి అందచేశారు.

**పెళ్లి కానుకలు..**

తనను పెళ్లికి అహ్వానించిన వధువరులకు పెళ్లికానుకగా వస్త్రలను అందచేస్తున్నారు. నేటికి 1945 మందికి పెళ్లి కానులను అందింపచేశారు. ఎస్సీ లకు దళిత కానుకగా పెళ్లి కానుకగా మంగళసూత్రలు అందిపచేస్తున్నారు. నేటికి 120 మందికి అందచేశారు. వెల్డింగ్ పని చేసే కార్మికులకు అసరాగా సుమారు 60 మందికి వెల్డింగ్ మిషన్లు అందచేశారు.

మహిళా స్వయం ఉపాధికి కుట్టు శిక్షణ.. ఉచితంగా మిషన్ల పంపిణీ

మంగళగిరి నియోజకవర్గంలో మహిళలు స్వయం ఉపాధి కల్పించేదుకు నారా లోకేష్ ప్రత్యేక చోరవ చూపారు. స్త్రీ శక్తి పేరుతో సుమారు 1700 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించటంతో పాటు కొర్సు సర్టిఫికేట్ అందిస్తున్నారు. ఇప్పటి వరకు 40 బ్యాచ్ లు శిక్షణ తీసుకోగా, శిక్షణ పోందిన ప్రతి మహిళకు ఉచితంగా కుట్టు మిషన్లు అందింపచేశారు నారా లోకేష్.

క్రీడాకారులను ప్రోత్సాహం అందిస్తున్న లోకేష్

నియోజకవర్గంలోని యువతకు క్రీడాకారులను ప్రోత్సాహంను అందించేందుకు నారా లోకేష్ మంగళగిరి, తాడేపల్లి బైపాస్ రోడ్డు ప్రక్కనే విశాలమైన సువిశాల క్రీడా మైదానాలను తయారుచేయించారు. నియోజకవర్గ స్దాయిలో మంగళగిరి క్రికెట్ లీగ్ టోర్నమెంట్లు రెండు నిర్వహించారు. వాలీబాల్ లీగ్ టోర్నమెంట్లు రెండు నిర్వహించారు. క్రికెట్ ఆటలో పాల్గోన్న ప్రతి జట్టుకు క్రికెట్ కిట్టు, టీ షర్టును ఉచితంగా అందచేశారు. వాలీబాల్ అడిన ప్రతి టీంకు వాలీబాల్ కిట్లు ఉచితంగా అందచేశారు. మంగళగిరి నియోజకవర్గంలోని 850 మంది పాస్టర్లకు క్రిస్మస్ కానుకగా నూతన వస్త్రాలు, 250 మంది ఇమాం మౌజన్లుకు రంజాన్ కిట్లు, పూజారులకు ఉగాది కానుకగా వస్త్రాలు, పంచాంగం ప్రతి ఏటా నారా లోకేష్ అందింపచేస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు యువతకు సాంకేతిక శిక్షణ కల్పించటంతో పాటు ఉపాధి చూపుతున్నారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరద్దం పడుతున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే రాజధాని అమరావతిలో ముఖ్యమైన మంగళగిరి నియోజకవర్గంలోని యువతకు ఉపాధి లభిస్తుందని, అభివృద్ది పధంలో ముందుడుగు పడుతుందని ఊహించని విధంగా రూపాంతరం చెందుతుందని ప్రజలు విశ్వాసిస్తున్నారు.

# రహదారి భద్రతా సూచికలు.. సురక్షిత గమ్యానికి మార్గాలు

● సీట్‌బెల్ట్, హెల్మెట్ తప్పనిసరి ● నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు
● జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 22, మేజర్ న్యూస్ :** రహదారి భద్రతా సూచికలు.. సురక్షిత గమ్యానికి మార్గాలని, రహదారి భద్రత జీవితానికి రక్ష అని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు (జనవరి 20-ఫిబ్రవరి 19) సందర్భంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం.పురేంద్ర తదితరులతో కలిసి రహదారి భద్రతా మాసోత్సవాలు, రోడ్డు భద్రతా సంకేతాలు, చిహ్నాలు తదితరాలపై రూపొందించిన పుస్తకం, పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ చిన్నచిన్న తప్పిదాలే పెద్ద ప్రమాదాలకు కారణమవుతాయని.. వాహనాలు నడిపేవారు రహదారి భద్రత సూచనలను పాటించకపోవడం, అజాగ్రత్త, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వంటి ప్రధాన కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలకు గురై వారి అమూల్యమైన ప్రాణాలను కోల్పోవడంతో పాటు వారిపై ఆధారపడిన కుటుంబాలను అనాథలను చేసి.. కుటుంబాలు కోలుకోలేని స్థితికి కారణమవుతున్నారన్నారు. ఇటీవల యువత ద్విచక్ర వాహనాలను ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులను చేయడంతో పాటు ప్రమాదాలకు కారణమవుతున్నారన్నారు. అలాంటి వారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా దృష్టిసారించి కేసులు నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిమితికి మించి ఆటో డ్రైవర్లు ప్రయాణికులను చేరవేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితిలో ఆటోలు ప్రమాదాలకు గురైనపుడు మరణాలు ఎక్కువ సంభవిస్తున్నాయని.. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకునే ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల్లో అనేక మంది క్షతగాత్రులు ప్రాణాపాయం నుంచి బయటపడిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ప్రైవేటు వాహన డ్రైవర్లకు అవగాహన సదస్సులను నిర్వహించి రోడ్డు భద్రత చర్యలు చేపట్టేలా అవగాహన కల్పించాలని రవాణా శాఖ అధికారులకు సూచించామన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో యువతీయువకులు రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్‌లను తప్పనిసరిగా ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా నెల రోజుల పాటు వివిధ శాఖల సమన్వయంతో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లాస్థాయిలో సురక్షిత ప్రయాణానికి తీసుకోవాల్సిన చర్యలు, మోటారు వాహనాలు (సవరణ) చట్టం -2019లోని వివిధ అంశాలు తదితరాలపై విద్యార్థులు, వివిధ వాహనాల డ్రైవర్లు తదితరులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాస్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను పూర్తిస్థాయిలో అమలుచేసేందుకు ప్రణాళికాయుతంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రహదారి ప్రమాదాలకు కారణాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి.. ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, అమలు చేయడం ద్వారా జాతీయ (ఎన్‌హెచ్-16, ఎన్‌హెచ్-30, ఎన్‌హెచ్-65), రాష్ట్ర, ఇతర రహదారులపై రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారు, రవాణా శాఖామాత్యులు పినిపే విశ్వరూప్ మార్గనిర్దేశనంతో జిల్లాలో రహదారి భద్రతకు ప్రాధాన్యమిస్తూ.. లక్ష్యాల సాధనకు కృషిచేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వెల్లడించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 19వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యా సంస్థలు మొదలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో ఎన్‌జీవోలను కూడా భాగస్వాములను చేయనున్నట్లు వెల్లడించారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం.పురేంద్ర మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో చేపడుతున్న కార్యక్రమాలు, జిల్లాలో రహదారి ప్రమాదాలు జరక్కుండా, మరణాలను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలు తదితరాలను వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్ తదితరాలకు చట్ట ప్రకారం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను పూర్తిస్థాయిలో అమలుచేస్తున్నామని.. జిల్లా కలెక్టర్ మార్గనిర్దేశనంతో జిల్లాలో రహదారి ప్రమాదాలను, మరణాలను తగ్గించగలిగామని.. మున్ముందు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీవోలు ఎ.విజయసారథి, వై.ఐశ్వర్య రెడ్డి, ఏవో సీహెచ్ శ్రీనివాసరావు, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, కె.శివరామ గౌడ్, అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్.శ్రీనివాసరావు, జి.ప్రియదర్శిని, ఎ.సత్యఫణితేజ, సిబ్బంది డి.అరుణ, ఎం.మనస్విని, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాఘవాపురంలో శ్రీరాముడికి పట్టాభిషేకం



**నందిగామ రూరల్, మేజర్ న్యూస్ :** అఖండ భారత ప్రజల కలలను సాకారం చేస్తూ అయోధ్య శ్రీరామ జన్మభూమిలో శ్రీ దివ్య బాల రామచంద్ర స్వామి వారి దేవాలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవము సందర్భముగా రాఘవాపురంలో వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేకంగా శ్రీరామ పట్టాభిషేక పూజ కార్యక్రమం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు గ్రామ పురోహితులు యనమదల రాజేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గణపతి పూజ పుణ్యాహవాచనము మండపారాధన శ్రీరామచంద్ర పట్టాభిషేక పూజ కార్యక్రమాలు జరిగాయి. అనంతరము గ్రామంలోని మహిళలతో సామూహిక కుంకుమార్చన,హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు అర్చకులు రాజేష్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపు నాగలక్ష్మీ నారాయణ, గోపు వెంకట సుబ్రహ్మణ్యం, గోపు చిరంజీవి,గోపు చక్రవర్తి,గోపు బాబు, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరము భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## అయోధ్య ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు



**నందిగామ, జనవరి 22, మేజర్ న్యూస్:** అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా నందిగామ పట్టణంలోని రజక బజారు, టీవీ రోడ్, రథం సెంటర్,గాంధీ సెంటర్, నెహ్రూ నగర్ అనాసాగరం, పాత బస్టాండ్. చెట్టు సెంటర్.లో వాసవి టెంపుల్ ర్యాలీలలో బిజెపి నాయకులు భారీగా పాల్గొన్నారు. ఉచితంగా జండాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో భారతీయ జనతా పార్టీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, కో కన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, విశ్వకర్మ యోజన మునగంటి కామేశ్వరరావు, వినుకొండ నవీన్,స్వామి. కోట వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## బాల రాముడి ప్రతిష్ట మహోత్సవానికి ప్రత్యేక పూజలు



**నందిగామ, మేజర్ న్యూస్ :** అయోధ్యలో బాల రాముడి మందిర ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా సోమవారం నందిగామ పట్టణంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ ఈవో వాసిరెడ్డి భూ పాల్ ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాముల దివి రత్నమాచార్యుల వేద మంత్రోచ్చారణడుమ సీతారామ లక్ష్మణ మూల విరాట్లకు పంచామృత అభిషేకాలు తిరువంజనం, విశేష అర్చన పూజలు జరిగాయి. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో సహస్రదీపోత్సవం కన్నుల పండుగ నిర్వ హించారు. నందిగామ మెయిన్ బజార్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో టీటీ డీ వేద పండితులు దివి ధన్వం తరాచార్యులు, అదోక్ష దాచార్యుల ఆధ్వర్యంలో వైఖానస సాంప్రదాయ పద్ధతి లో సీతారామ లక్ష్మణ హనుమ ఉత్సవమూర్తులకు విశేష పూజలు, దేశ శ్రేయ స్సును కాంక్షిస్తూ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాల ని కోరుతూ మూలమంత్ర హోమాది క్రతువులు స్వామివారి శాంతి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచార సమితి, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో శ్రీరామ శోభా యాత్ర రామనామ నామస్మరంతో నందిగామ పట్టణ వీధులు మారుమోగాయి, పలు సెంటర్లో డిజిటల్ ద్వారా అయోధ్య బాల రామ మందిరం ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు భక్తులు తిలకించారు.

## బాల రాముడు విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని ప్రసాదాల పంపిణీ

**కంచికచర్ల మేజర్ న్యూస్ :** వాసవి యువసేన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరంలో బాల రాముడు విగ్రహ ప్రతిష్ట సందర్భంగా జాతీయ రహదారి ప్రక్కన ప్రసాదాలు పంపిణీ చేశారు. స్థానిక బస్టాండ్ సమీపంలో వాసవి యువసేన వారు వడపప్పు పానకం పులిహోర ప్రసాదాలను భక్తులకు పాదచారులకు పంపిణీ చేశారు. వాసవి కన్యకా పరమే శ్వర అమ్మవారి దేవస్థానంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో మహిళల చేత హరే రామ ఏక నామ పారాయణ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో వాసవి యువసేన ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ లో భాగంగా గ్రామదర్శిని కార్యక్రమం మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర మచిలీపట్నం నియోజకవర్గం జి.పెదపట్నం, పెదపట్నం గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి తెదేపా సూపర్ 6 పథకాల కరపత్రాలు అందేజేశారు. ఈ కార్యక్రమంలో కుంచె నాని, గోపు సత్యనారాయణ, లంకె నారాయణ ప్రసాద్, లంకె శేషగిరి, మీనవల్లి నాగేశ్వరరావు, కాకర్ల కాంతారావు, గడిదేసి ప్రభాకర్ రావు, సంధ్య, రవి, ఏసుబాబు, మండపాటి జయరాజు, తంబి, ఏడుకొండలు, చేబోయిన రంగారావు, సత్యం, పల్లపాటి సుబ్రహ్మణ్యం, తలారి రాంబాబు, ఊకంటి రాంబాబు, గుమ్మడి విద్యాసాగర్, తెలుగు యువత సలీం, అయ్యప్ప, రాయన శివ తదితరులు పాల్గొన్నారు.






## గన్నవరం పోలీస్ స్టేషన్‌లో అంగన్వాడీల ఆందోళన

**గన్నవరం, జనవరి 22, మేజర్ న్యూస్ :** తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం అంగన్వాడీలు చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు, ఆయాలను పోలీసులు అరెస్టు చేసి రెండు బస్సుల్లో గన్నవరం స్టేషన్ కు తీసుకువచ్చారు. రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర నాయకులు ధనలక్ష్మి, మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఉమామహేశ్వరరావు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అగ్నిపర్తి వెంకటేశ్వరరావు, మరో 60 మంది అంగన్వాడీలు ఉన్నారు. ప్రభుత్వం వైఖరికి నిరసనగా ఆందోళన జరిపారు. పోలీసుల వైఖరిని తప్పుపట్టారు.

## మెప్మా ప్రగతి యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందిగామ, జనవరి 22, మేజర్ న్యూస్:** పట్టణంలోని మెయిన్ బజార్‌లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సహకారంతో ఏర్పాటు చేసిన "ప్రగతి యూనిట్" ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ సుస్థిర జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో మున్సిపాలిటీల్లో జగనన్న మహిళా మార్టులు, జగనన్న ఈ- మార్ట్, ఆహా క్యాంటీన్లు, అర్బన్ మార్కెట్లు, చేయూత జీవనోపాధి యూనిట్లు వంటివి ఏర్పాటుచేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. జగనన్న ప్రభుత్వం చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, జగనన్న తోడు వంటి పథకాలతో ప్రతి సభ్యురాలిని స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేలా శిక్షణ ఇచ్చి వారిలోని నైపుణ్యాలను మెరుగుపరుస్తున్నట్లు వివరించారు. ఇంటిని చక్కదిద్దుకునే మహిళలు వ్యాపారాన్ని విజయవంతంగా చేయగలరని.. ప్రతి మహిళ తన కాళ్ళ మీద తాను నిలబడి కుటుంబాన్ని తీర్చిదిద్దుకునేలా ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు. ఒక్కో ప్రగతి యూనిట్ కు సగటున రూ. 2.50 లక్షల చొప్పున రుణం మంజూరు చేసేలా మెప్మా కార్యాచరణ చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ కేశినేని నాని జన్మదిన వేడుకలు



**నందిగామ, జనవరి 22, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయవాడ లోక్ సభ సభ్యులు కేశినేని నాని జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసిన శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఎంపీ నానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పని తీరును.. సంక్షేమ, అభివృద్ధి పాలనను చూసి కేశినేని నాని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేసేందుకు ముందుకు వచ్చారని చెప్పారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో ఎంపీగా కేశినేని నాని అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ మునిసిపల్ హై స్కూల్‌లో టాబ్స్ పంపిణి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** సోమవారం స్థానిక 9వ డివిజన్‌లో గల పాండురంగ మునిసిపల్ హై స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న బాల బాలికలకు వైఎస్సార్‌సిపి ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు) టాబ్స్ పంపిణి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి స్కూల్‌లో చదువుకునే బాల బాలికలకు ఇస్తున్న టాబ్స్ ని వైస్సార్సీపీ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు) చేతుల మీదగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ లు మడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, కార్పొరేటర్లు, వాణిశ్రీ, ఇంచార్జ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా వైద్య రంగాలకే అధిక ప్రాధాన్యత





**కంచికచర్ల జనవరి 22 మేజర్ న్యూస్ :** అధికారం చేపట్టిన నాటినుండి ప్రభుత్వం విద్య వైద్య రంగాల కె అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. మండలంలోని గండేపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం ఉదయం జరిగింది. శాసనసభ్యులు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజాసంక్షేమ పాలన సాగిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నికల ముందు ప్రజాప్రతినిధులు కనిపించేవారన్నారు ప్రస్తుత పాలనలో నిత్యం ప్రజల మధ్యే ప్రజా ప్రతినిధులు ఉంటున్నారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటిని సత్వరమే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న జగనన్నకు అండగా ఉండాలన్నారు రానున్న ఎన్నికల్లో వైసీపీ ఘన విజయా న్ని అందించాలని ఎమ్మెల్యే కోరారు. జగనన్న విప్లవాత్మక పరిపాలన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు వెలువెత్తుతున్నాయని కొనియాడారు. చంద్రబాబు అండ్ కో మాత్రం ప్రతి దాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారనివాళ్లు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. రెండు మూడు నెలల్లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు అండ్ కో పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా శోభాయాత్ర

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** అయోధ్యలో రామ మందిరం రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం మచిలీపట్నంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్ర మొదట బచ్చుపేట ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ప్రారంభమై నాయర్ బడ్డీ సెంటర్ పరాసుపేట సెంటర్ మీదుగా చిలకలపూడి సెంటర్ కు చేరుకొని అక్కడి నుండి జిల్లా పరిషత్ సెంటర్ మీదుగా బస్టాండ్ సెంటర్ రాజా సెంటర్ మీదుగా కోనేరు సెంటర్ చేరుకొని అక్కడ ఏర్పాటుచేసిన పందిరిలో సీతారామ కళ్యాణం జరిపించి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని తమ ఆనందాన్ని హర్షాన్ని వ్యక్తం చేశారు.

## అంగన్వాడీలపై ఉక్కుపాదం సిగ్గుచేటు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు జీతాలు పెంచాలని 42 రోజుల నుండి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తుంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గమైన ఆలోచనా విధానమని మాజీ పార్లమెంట్ సభ్యులు, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జీతాలు పెంచమని అడిగితే అంగన్వాడీ వర్కర్లు, ఆయాలపై పోలీసులతో లాఠీ చార్జీ చేయించడం, సుమారు వేయి మంది అంగన్వాడీ వర్కర్లు, ఆయాలను విజయవాడలో అరెస్ట్ చేసి వారేదో సంఘ విద్రోహుల్లాగా మచిలీపట్టణం పోలీస్ ట్రేనింగ్ సెంటర్‌లో ఉంచడం చాలాదారుణమన్నారు. వారిపై ఎస్మా చట్టాన్ని ఉపయోగించి ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం హేయమైనా చర్య అని నారాయణరావు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్టణం పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



**నందిగామ, జనవరి 22, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో సోమవారం రోజున మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం పర్యటించారు. గాంధీ సెంటర్ నుండి మెయిన్ రోడ్డులో ని శివాలయం వరకు జరుగుచున్న మెయిన్ రోడ్డు బ్రషింగ్‌ను పరిశీలించి, బిన్ ల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయించి సున్నం, బ్లీచింగ్ చల్లించాలని సూచించారు. కాలవలలో జరుగుచున్న దోమల మందు పిచికారిని, స్ప్రే లలో వాడుతున్న నోలార్ మందును పరిశీలించారు. దానితో పాటు కాలవల పూడిక తీసిన ప్రదేశాలలో బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మారం అమరయ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బాలశివశంకర్ భగవాన్‌కు విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణచిరువోల్లంక, మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణా నదీపాయల నడుమ స్వయంగా వెలసిన బాలశివ శంకర్ భగవాన్‌కు ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్యమాసం, శుక్లపక్షం ద్వాదశి తిధిని పురస్కరించుకుని సోమవారం ఆలయ నిర్వాహకురాలు గుడిసె విజయలక్ష్మి ఆలయ అర్చకులు కాళీభట్ల సుబ్బయ్యశాస్త్రిలు ముందుగా కృష్ణానదీజలాలతో అభిషేకించి నవ విధ అభిషేకాలు, అర్చనలు, గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. భక్తులు సుదీర్ఘ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి, కుమారస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు గుడిసె విజయలక్ష్మి స్వయంగా పర్యవేక్షించారు.

## కేకే వృద్ధాశ్రమంలో కేశినేని నాని జన్మదిన వేడుకలు



**నందిగామ, జనవరి 22, మేజర్ న్యూస్ :** మండలం లోని మాగల్లు గ్రామంలో కేకే వృద్ధాశ్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని జన్మదిన వేడుకలు మాగల్లు గ్రామంలో కేకే వృద్ధాశ్రమంలో విజయవాడ పార్లమెంట్ నాయకులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో కేశినేని నాని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు, మానసిక వికలాంగులకు, ఒంటరి మహిళలకు అరటి పండ్లు, ప్లేట్స్, దుప్పట్లు, పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయవాది,ఎన్టీఆర్ జిల్లా,డెవలప్మెంట్, కోఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎక్కిరాల హనుమంతరావు పాల్గొన్నారు.

## అర్చకస్వామి ప్రకాష్ భట్టార్ మృతి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో అర్చకస్వామి సీనియర్ ఫోటోగ్రాఫర్ బృందావనం ప్రకాష్ భట్టార్ ఆదివారం రాత్రి గుండె పోటుతో మరణించారు. భట్టార్ 1985లో అవనిగడ్డలో ఉమా స్టూడియో పెట్టి ఫోటో గ్రాఫర్‌గా 15 సంవత్సరాల పాటు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన సోదరులతో పాటు అవనిగడ్డ లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో అర్చకులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన మరణం పట్ల ఫోటోగ్రాఫర్‌ల సంఘం సభ్యులతో పాటు, వైకాశానా సంఘం సభ్యులు డివి రామాచార్యులు, అప్పలాచార్యులు, డివికె సత్యప్రసాద్, ధర్మకర్త పోతరాజు భాస్కరరావులు భట్టార్ మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను సానుభూతి తెలిపారు

# స్పందనలో అడ్వకేట్ బిందు మాధవ్ జన్మదినోత్సవం



**గన్నవరం, జనవరి 22, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం దావాజిగూడెం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రం లో గన్నవరం శ్రీపజ్ఞ స్కూల్ అధినేత సీనియర్ అడ్వకేట్ సామాజిక వేత్త సూరి పవన్ కుమార్ కుమారుడు అడ్వకేట్ బిందు మాధవ్ జన్మదినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సామాజిక వేత్త, ప్రముఖ అడ్వకేట్ సూరి పవన్ కుమార్ మాట్లాడుతూ మా అబ్బాయి జన్మదినోత్సవం స్పందనలో దివ్యాంగ బాలలు మధ్యలో జరుపుకోవడం కాకుండా వారితో గడపడం చాలా ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు ప్రస్తుతం ఆధునిక రోజుల్లో, పోటీ ప్రపంచంలో ఎవరికీ వారు నాది నా కుటుంబం అనుకుంటున్న ప్రస్తుత పరిస్థితులలో స్పందన బాలలను సొంత బిడ్డలుగా భావించి ఉచితంగా విద్యా, వైద్య, రవాణా, భోజనం అందించడం ఎంతో గొప్ప సేవని ఇలాంటి సంస్థలకు మనమంతా తోడ్పాటు అందించవలసి అవసరం ఎంతైనా ఉందని పవన్ కుమార్ పేర్కొన్నారు. స్పందన నకు భవిష్యత్తులో మరింత అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ సమాజానికి ముఖ్యంగా దివ్యాంగులకు అత్యున్నతమైన సేవలు అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ను, సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ను పవన్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, కృష్ణా జిల్లా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ కంకిపాడు మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన ప్రముఖ అడ్వకేట్, సామాజిక వేత్త సూరి వవన్ కుమార్ ఎంతోమంది పేదలకు విద్యార్థులకు, వృద్ధులకు, దివ్యాంగులకు అండగా ఉంటూ ఎంతోమంది హృదయాల్లో వెళ్ళారని ఆయన అన్నారు.

స్పందన మానసిక వికాస కేంద్రానికి ఎల్లప్పుడూ అండగా ఉంటున్నారని, వారి కుమారుడు పుట్టిన రోజు సందర్భంగా స్పందన నూతన నిర్మాణానికి 15,000 అందించడం జరిగిందని వెంకట్ తెలిపారు. మన గన్నవరం ప్రాంతంలో శ్రీ ప్రజ్ఞ పాఠశాలను తక్కువ ఫీజులతో కార్పొరేట్ విద్య అందిస్తూ ప్రథమ సంవత్సరంలోనే విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులుగా తీర్చడానికి కృషి చేస్తూ వారి తల్లిదండ్రులు విద్యావేత్తలు మన్ననలు పొందారని భవిష్యత్తులో శ్రీ ప్రజ్ఞ సంస్థ దిన దినాభివృద్ధి చెంది మన దేశానికి మంచి పౌరులను అందించాలని వెంకట్ ఆకాంక్షించారు. అనంతరం స్పందన బాలలకు అన్నదానంతో పాటుగా స్వీట్లు పుస్తకాలు పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చెయ్యడం జరిగింది. స్పందన నకు సహకారం అందించిన ప్రముఖ సామాజిక వేత్త సూరి పవన్ కుమార్‌కి సంస్థ సెక్రటరీ రజిత వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్పందన మానసిక వికాస కేంద్రం ప్రిన్సిపాల్ సంకాబత్తుల రజిత వెంకట్, శ్రీ ప్రజ్ఞ పాఠశాల ప్రిన్సిపాల్ కొటంరాజు శైలజ రాజ రాజశ్రీ అడ్వకేట్ బైరి రంజిత్ కుమార్ స్పందన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లెకు పొందాం కార్యక్రమం



**గన్నవరం (ఉంగుటూరు), జనవరి 22, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం వేంపాడు గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ ఎన్. శివ నాగ బాబు, ఎం.పి.టి.సి సభ్యులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధుల అధ్యక్షత పల్లెకు పొందాం కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సచివాలయ మండల పరిషత్ అధ్యక్షులు వింత శంకర రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవ రత్నాలు పథకలు గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అవినీతి రహితంగా, సమయ పాలనలో ఎంతో ఉపయోగ పడుతుంది అని, సంక్షేమం, అభివృద్ధి పనులు, సమాచారం తెలియ చేయుట జరుగుంతుందని తెలిపారు. గత 4సం నుండి నందమూరు గ్రామ సచివాలయంలో ప్రజలకు ప్రత్యక్ష నగదు బదలీ పథకాలు ( వైఎస్ఆర్ ఫించను కానుక, జగనన్న అమ్మబడి, వైఎస్ఆర్ చేయూత,జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, వైఎస్ఆర్ రైతు భరోసా, రైతులకు ఉచిత పంట భీమా రైతులకు సున్నా వడ్డీ, కాపు నేత్తం, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ, వాహన మిత్ర, వైఎస్ఆర్ నేతన్న నేస్తం, జగనన్న చేదోడు, జగనన్న తోడు) వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిదారుల బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరిగినది అని, పరోక్ష ప్రయోజనాలు (ఇల్లు స్థలాలు, జగనన్న విద్యా కానుక, నగదు బదలీ పథకాలు, జగనన్న తోడు, జగనన్న గోరుముద్ద, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, కంటి వెలుగు) ద్వారా రూ.14 కోట్ల 60 లక్షలు రూపాయలు లబ్ది అందినట్లు అర్హత కలిగిన ప్రతి లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుంది ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు గురించి వివరించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్. శివ నాగ బాబు, వార్డు సభ్యులు, వై.ఎస్.ఆర్.సి.పి మండల అధ్యక్షుల వింత శంకర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి (నాని), పి.ఎ సి.ఎస్ చైర్మన్ ఎన్.సోమేశ్వరరావు, గ్రామ పెద్దలు బి.రాజేశ్వరరావు, ఎన్ శివ శంకర్, ప్రజలు, వాలంటీర్లు, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# 60 మంది మైనారిటీ నాయకులు టీడీపీలో చేరిక

## మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్:** సెంట్రల్ నియోజకవర్గ అజిత్ సింగ్ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం పాయకాపురం ప్రాంతాలకు చెందిన సుమారు 60 మంది మైనారిటీ నాయకులు తెలుగు దేశం పార్టీలోకి చేరినట్లు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు,సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఉమా వీరందరికీ కండువాలు కప్పి, తెలుగు దేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ మైనారిటీలకు సంక్షేమ పథకాలను, మైనార్టీల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగుదేశం పార్టీ హయాంలో మైనార్టీలకు రంజాన్ తోఫా గాని, దుకాణ్ మకాన్ పథకం, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా లోన్లు, దుల్హన్ పథకం ద్వారా ఆడపిల్లల పెళ్లిళ్లకు డబ్బులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశపెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని,ఈనాడు జగన్ మోహన్ రెడ్డి మైనార్టీలను నిట్టనిలువుగా ముంచారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని మైనార్టీలు తెలుసుకున్నారని, సెంట్రల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు కొన్ని వందల మంది తెలుగుదేశం పార్టీలోకి చేరారని, వారందరికీ అభినందనలు పేర్కొన్నారు. లబ్బ వైకుంఠం ఆద్వర్యంలో అన్వర్, అలి,ఎండీ ఖదీర్, నాగుర్, రఫీ, జాఫర్ తదితర మైనార్టీ నాయకులు పార్టీలో చేరారు. ఇంకొక 80 రోజులలో ఎన్నికలు రాబోతున్నాయని, మైనార్టీలు అందరూ కూడా సెంట్రల్ నియోజకవర్గంలో మైనార్టీలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో పర్యటించి, తెలుగుదేశం పార్టీ పరిపాలనలో మైనారిటీలకు జరిగిన మేలును వివరించి, తెలుగుదేశం పార్టీకి మద్దతు కూడగట్టాలని సూచించారు. ఆనాడు కోటి 35 లక్షలతో ఏలూరు రోడ్డులో కబరిస్తాను అద్భుతంగా తీర్చిదిద్దితే, ఈరోజు వైయస్సార్సీపీ ప్రభుత్వ పరిపాలనలో పిచ్చి మొక్కలతో నిండి ఉందని ఆవేదన వెలిబుచ్చారు. మైనార్టీలకు బడుగు బలహీన వర్గాలకు అందరికీ న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీకి అధికారం ఇచ్చి,చంద్ర బాబు నాయుడు పరిపాలనలోనే సాధ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్బ వైకుంఠం, ఘంటా కృష్ణమోహన్, పైడి శ్రీను, మెహర్, రాము, జాని, కోలా శ్రీను, అన్వర్, బాజి, అంజాధ్, అస్లం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడ వాడల రామనామస్మరణ





**కంచికచర్ల జనవరి 22 మేజర్ న్యూస్ :** అయోధ్యలో బాల రాముని ప్రతిష్ఠ సందర్భంగా కంచికచర్ల చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పరిటాలలో శ్రీ బాల రాముని ప్రతిష్ట సందర్భంగా స్వామీజీల సమావేశం నిర్వహించారు శ్రీరాముని ప్రతిష్ట సందర్భంగా దేశమంతా జై శ్రీరాం నినాదాలతో మారుమూగిపోతుందన్నారు ప్రతి ఇంట శ్రీరాముని జెండా ఎగరవేశారన్నారు బాల రాముని ప్రతిష్ట సందర్భంగా ఐదు దీపాలు లెగించాలని తెలిపారు. రాముని విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని పరిటాల నక్కలంపేట కంచికచర్ల గొట్టుముక్కల గ్రామాల లో జై శ్రీరామ అంటూ భారీ ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీకి ఆయా గ్రామాలలో ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది.

## ల్యాండ్ స్కేప్ డెవలప్మెంట్‌లో మొక్కలు నాటిన కలెక్టర్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా కలెక్టరేట్ ఆవరణలో ల్యాండ్ స్కేప్ డెవలప్మెంట్ అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ పెద్ది రోజా వివిధ శాఖల అధికారులతో కలిసి సోమవారం కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు. ల్యాండ్ స్కేప్ అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రీనరీ అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తున్న ficusmulti, Malpighia(cone) వంటి ప్రత్యేక రకాలైన మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టరేట్ ఆవరణలో ట్రాఫిక్ ఐలాండ్‌లో సత్యమేవ జయతే ప్రభుత్వ అధికా ర చిహ్నం నాలుగు సింహాల స్థూపం ఏర్పాటు పనులు కలెక్టర్ పరిశీలించారు.

## 5వ వార్డులో బాబు ష్యురిటీ భవిష్యత్ గ్యారెంటీ

**- ఇంటింటికీ తిరిగి టీడీపీ మినీ మేనిఫెస్టోను వివరించిన వెనిగండ్ల టీమ్**



**గుడివాడ, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వెనిగండ్ల రాము అధ్వర్యంలో గుడివాడ 5వ వార్డులో బాబు ష్యురిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందజేయనున్న ప్రజారంజక సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ప్రజలను నమ్మించి 4సార్లు గెలిచి ఎమ్మెల్యే కొడాలి నాని గుడివాడ వాసులకు చేసిందేమీ లేదని రాము విమర్శించారు. ఎక్కడ పర్యటించినా ప్రజలు సమస్యలను, ఎమ్మెల్యే చేతగానితనాన్ని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈసారి కొడాలి నాని పొప్పులు ఉడకవని తాను గెలిచి తీరుతానని సవాల్ చేశారు. ఈ పర్యటనలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, జనసేన అధ్యక్షులు మజ్జి శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వర రావు, బుజ్జి, ప్రసాద్, గురువులు, వినోద్ కుమార్, లింగం ప్రసాద్, గోర్జి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.




తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
శ్రీ నారా లోకేష్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మన మంగళగిరి లోకేష్
పడవల మహేష్
మంగళగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు


HAPPY BIRTHDAY
LOKESH
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
శ్రీ నారా లోకేష్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
నందం అబద్దయ్య
తెలుగుదేశం పార్టీ
మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త
మన మంగళగిరి లోకేష్
తమ్మిశెట్టి జానకీదేవి
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి